


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఆగస్టు 11, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# ట్రంక్ లైన్' గీద్దాం

## భారీ పైపులతో కూడిన వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం

- హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్ ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన
- బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో డ్రైనేజీ నాలాల పరిశీలన
- మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడంపై ఆరా..
- డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై అధికారులకు సూచనలు
- ఏడో తరగతి బాలుడితో కలిసి బౌద్ధనగర్‌లో తిరిగిన రేవంత్
- వరద నీటితో ఇంట్లో పుస్తకాలు తడిచిపోయాయన్న జశ్వంత్
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్న సీఎం




హైదరాబాద్/అమీర్‌పేట: భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్‌ల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. ఆయా ప్రాంతాలను వరద, ముంపు ముప్పు నుంచి తప్పించడానికి ప్రత్యేకంగా ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో ఉన్న డ్రైనేజీ నాలాలను పరిశీలించారు. మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్ నగర్ నుంచి బౌద్ధనగర్ వరకు ఉన్న మురుగునీటి కాలువను చూసిన ఆయన ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉండటంపై ఆరా తీశారు. ఈ కారణంగానే రోడ్డు ఇరుకుగా మారడంతో పాటు వరద బౌద్ధనగర్‌ను ముంచుతోందని గుర్తించారు. తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. కాగా గంగూబాయి కుంట ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చెరువు ఉండేదని, అక్కడ బతుకమ్మ ఆడేవారమని స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ కుంటను కొంతమంది పూడ్చేసి ప్రైమ్ ఆసుపత్రికి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ఆ కుంట పూర్వాపరాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించారు.

### బాలుడి భుజంపై చేయి వేసి నడుస్తూ..

బౌద్ధనగర్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఏడో తరగతి బాలుడు జశ్వంత్ వరద సమస్యను వివరించాడు. బస్తీలో మహిళలతో కలిసి నిలబడి ఉన్న జశ్వంత్‌ను పిలిచిన రేవంత్‌రెడ్డి వరద పరిస్థితిపై ఆరా తీశారు. ఆ బాలుడి భుజంపై చేయి వేసి కాలనీలో నడుచుకుంటూ

(మిగతా 2వ పేజీలో)



# రాయలసీమ ఎత్తిపోతలు ఆపండి

- రోజుకు 11 టీఎంసీలు తరలిస్తే శ్రీశైలం 25 రోజుల్లోనే ఖాళీ
- నీటివాటాలు తేలకనే బనకచర్లపై ముందుకెళ్లాలి..
- మా ప్రభుత్వానికి దేవాదుల అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్
- వైరా నదిపై జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన


వరంగల్ : శ్రీశైలం ఎగువ భాగాన రోజుకు 11 టీఎంసీల నీటిని తరలించే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే నిలిపేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఏపీ సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు సమీపంలో వైరా నదిపై రూ.600 కోట్లతో నిర్మించనున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి భట్టి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా రోజుకు ఒక టీఎంసీ విడుదల చేస్తేనే లక్షల ఎకరాల భూమి సాగవుతోందని, పోతిరెడ్డిపాడు ద్వారా రోజుకు 11 టీఎంసీలు తరలిస్తే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. శ్రీశైలం ప్రాజెక్టు సైతం 25 రోజుల్లోనే ఖాళీ అవుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వల్లనే ఏపీలో బనకచర్ల, శ్రీశైలం లిఫ్ట్ ఆగిపోయాయని వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ సర్కారు కలిసి దొంగచాటుగా ఆర్డినెన్స్ తెచ్చి భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాలను ఏపీలో కలిపి, గిరిజనులకు చెందిన 2 లక్షల ఎకరాలు

(మిగతా 2వ పేజీలో)



## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్




## నేడు ఇడి విచారణకు నటుడు రానా



# 17 వరకు వానలే..వానలు



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాలో 17వ తేదీ వరకు భారీ వ ర్షాలు కురుస్తాయని భారత వాతవరణ కేం ద్రం వెల్లడించింది. 13వ తేదీ వరకు పశ్చి మ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పలు జి ల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిం ది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉదయం, మ ధ్యాహ్నం ఎండతో కూడిన వాతావరణం ఉండగా, సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం రాత్రి అత్యధికంగా హైదరాబాద్‌లో అంబర్‌పేటలో 11 సెంటిమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 10 సెంటిమీటర్ల వర్షపాతం కురిసిందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. కాగా, సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో అక్కడక్క భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు 14, 15 తేదీలలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలతో పాటు 15 జిల్లాలకు ఆరెంజ్, 16, 17వ తేదీల్లో అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఆదివారం రాత్రి 8.30 గంటల వరకు హైదరాబాద్‌లోని అంబర్ పేటలో 105.2 మిల్లీమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 98 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో అత్యవసరమైతేనే బయటకు రావాలని జిహెచ్ఎంసి అధికారులు పేర్కొన్నారు.



## ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చాం ::: ఉపేంద్ర ద్వివేది

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తో పాక్ కు చెక్ పెట్టామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళాలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిం దని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై ఆర్మీ చీఫ్ ఉపే ంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రువు కదలి కలు ఎలా ఉండబోతున్నాయో.. తాము ఏం చేయబో తున్నామో తమకు తెలియదు. దీనినే గ్రే జోన్ అంటారు. ఈ గ్రేజోన్ లో ఉన్నప్పటికీ ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చామని తెలియజేశారు. ధ్వంసం చేసిన 9 ఉగ్రస్థావరాల్లో 7 స్థావరాలను ముందే టార్గెట్ చేశామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ కాంపిటీషన్

### బెంచ్ ప్రెస్ అండ్ డెడ్ లిఫ్ట్ ఛాంపియన్ కాంపిటీషన్ విజేతలకు బహుమతులు అందించిన పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ బుచ్చి దాస్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్








హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ ఎల్ బి స్టేడియం బషీర్బాగ్ లో పవర్ లిఫ్టింగ్ ఓపెన్ క్లాసిక్ బెంచ్ ప్రెస్ డెడ్ లిఫ్ట్ ఛాంపియన్షిప్ 2025 సబ్ జూనియర్ అండ్ సీనియర్, మహిళల, పురుషుల విభాగంలో అఖిల్ గౌడ్, శశాంత్ గౌడ్ నేతృత్వంలో ఎంతో మంది క్రీడాకారులు పాల్గొన్నారు వీరిలో విజయతలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ గోల్డ్ మెడలిస్ట్, ప్రముఖ వ్యాపారవేత్త బుచ్చి దాస్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ఖైరతాబాద్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, పవర్ లిఫ్టింగ్ ఓపెన్ క్లాసిక్ బెంచ్ ప్రెస్ లిఫ్ట్ చాంపియన్షిప్ ఆర్గనైజర్ అఖిల్ గౌడ్, శశాంత్ గౌడ్ నేతృత్వంలో విజేతలకు బహుమతులను అందజేశారు, వందలాది మంది గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతిగా గెలుపొందిన విజేతలకు అర్షద్వనాలు అందించారు, ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, నిఖిల్ గౌడ్ , సుభాష్ ,నగర క్రీడాకారులు, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ట్రంక్ లైన్' గీద్దాం

వివరాలను తెలుసుకున్నారు. తాను ఏడో తరగతి చదువుతున్నానని, వర్షాకాలంలో చదువులకు దూరం అవుతున్నానని బాలుడు సీఎంకు తెలిపాడు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని చెప్పాడు. దీంతో భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాలుడికి సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ.. సీఎంను కోరారు. స్థానిక డ్రైనేజీ వ్యవస్థ వివరాలను ఆమె వెల్లడించారు. ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ ప్రాంతం నుంచి వరద నీరు పెద్ద ఎత్తున వస్తోందని, లెవలింగ్ సరిగా లేకపోవడంతో వరద నీరు నాలాల్లోకి వెళ్లక కొన్ని బస్తీలు ముంపునకు గురవుతున్నాయని వివరించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్‌ఎంసీ, జల మండలి అధికారులు సీఎం వెంట ఉన్నారు.

#### ట్రంక్ లైన్ అంటే ఏమిటి?

హైదరాబాద్ మహానగర మురుగునీటి వ్యవస్థలో సుమారు 612 కిలోమీటర్ల మేర ప్రధాన సీవరేజీ ట్రంక్ లైన్ ఉండగా వాటికి అనుబంధంగా సుమారు 9,769 కిలోమీటర్ల వరకు మురుగు నీటి పైప్‌లైన్ విస్తరించి ఉంది. ఈ మొత్తం వ్యవస్థలో ట్రంక్ లైన్ కీలకం. చిన్న చిన్న పైపుల ద్వారా వచ్చే మురుగునీటిని భారీ పైపుల్లోకి మళ్ళించి వ్యర్థ జలాల శుద్ధి కేంద్రానికి లేదా మురుగు నీటిని వదిలే ప్రదేశానికి పంపించడాన్ని ట్రంక్ లైన్ వ్యవస్థగా



పిలుస్తున్నారు. ట్రంక్ లైన్లు సాధారణంగా పెద్ద వ్యాసం (600 డయా (2.5 మీటర్లు)తో కూడిన పైపులను కలిగి ఉంటాయి. పెద్ద మొత్తంలో మురుగునీటిని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# రాయలసీమ ఎత్తిపోతలు ఆపండి

పోలవరానికి ధారాదత్తం చేశారని భట్టి విక్రమార్క ఆరోపించారు. గిరిజనులపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా పోలవరం ఎత్తు తగ్గించి రెండు లక్షల ఎకరాలను కాపాడాలని ఏపీ సీఎంను డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులు పూర్తయ్యాక నికర జలాలు, వరద జలాల వాటా తేలాకనే బనకచర్ల ప్రస్తావన తీసుకురావాలని స్పష్టంచేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మధిర నియోజకవర్గంలోని 30 గ్రామాలను నాగార్జునసాగర్ రెండో జోన్‌లోకి మార్చి, రూ.600 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇచ్చిందని తెలిపారు.

#### అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు దేవాదుల

రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రాజెక్టు దేవాదుల అని భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ములుగు జిల్లా దేవాదుల చొక్కారావు ఎత్తిపోతల పథకం, సమ్మక్క%-%సాగర్ బరాజ్‌ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి వారు ఆదివారం పరిశీలించారు. ముందుగా 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాదుల పంపుహౌస్ వద్ద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి, ఉత్తమ్ మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 28 వేల ఎకరాల భూ సేకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూ నిర్వాసితులకు చెల్లించేందుకు రూ.67 కోట్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరింత భూ సేకరణ కోసం రూ.179 కోట్ల వరకు అవసరమని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్‌ను కూల్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతేనని ఆరోపించారు. ఇచ్చంపల్లి తుమ్మిడిహెట్టి బరాజ్‌ను రూ.38 వేల కోట్లతో కట్టి తీరుతామని భట్టి, ఉత్తమ్ స్పష్టం చేశారు. కాగా, దేవాదుల నుంచి వేరే ప్రాంతాలకు నీళ్లు తీసుకపోతున్నారని, తన నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వాలని మంత్రి సీతక్క కోరారు. రామప్ప- లక్నవరంను అనుసంధానిస్తూ కెనాల్ నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, కడియం శ్రీహరి, నాగరాజు, మురళీనాయక్, ఇరిగేషన్ కమిషనర్ ప్రశాంత్ పాటిల్ పాల్గొన్నారు.



# 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్

హైదరాబాద్ : భా రత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఎఐ) వాహన దారులకు ఒక శుభవార్త అందించింది. టోల్ ప్లాజాల వద్ద చెల్లింపులను మ రింత సుల భతరం చేసేందుకు 'ఫాస్టాగ్ వార్షిక పాస్'ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త పథకం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానుంది. తరచుగా జాతీయ రహదారులపై ప్ర యాణించే వారికి పదేపదే రీఛార్జ్ చే సుకునే శ్రమను తగ్గించడమే ఈ ప థకం ముఖ్య ఉద్దేశం. ఈ వార్షిక పా స్ ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని చెల్లించిన ప్రైవే ట్ వాహన యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు టో ల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణి జ్యే తర వాహనాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ పాస్‌ను కొ నుగోలు చేయాలంటే వాహనానికి ఇ ప్పటికే ఫాస్టాగ్ యాక్టివ్‌గా ఉండాలి. 'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్ లేదా ఎన్‌హెచ్‌ఎఐ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ఈ పాస్ కేవలం ఎన్‌హెచ్ ఎఐ, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్ట పర్చారు. ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి




మహామార్గ్, అటల్ సేతు వంటి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని రహదారులపై ఈ పాస్ పనిచేయదు. అటువంటి మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఫాస్టాగ్ వ్యాలెట్ నుంచి యథావిధిగా టోల్ రుసుము కట్ అవుతుంది. ఒక వాహనంపై తీసుకున్న పాస్‌ను మరో వాహనానికి బదిలీ చేయడానికి వీలుండదు. అలాగే, 200 ట్రిప్పులు లేదా ఏడాది గడువు ముగిసిన తర్వాత పాస్ గడువు ముగు స్తుంది. వినియోగదారులు కావాలనుకుంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్‌కు ఆటో -రెన్యూవల్ సౌకర్యం ఉండదు.



### నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : పర్వతాపూర్ పిజ్జాదిగూడ అమ్మ శబరి డి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో బబ్బూరు అశోక్ గౌడ్ -కవిత కుమారుడు మోక్షజ్ఞ గౌడ్, కుమార్తె ఆరాధ్య లనూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో బబ్బులు ప్రమీల మాజీ సర్పంచ్ బిక్షపతి గౌడ్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు





# రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలి

### మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి పత్యా నాయక్

మిర్యాలగూడ ఆగస్టు 10:-( వార్త మిర్రర్) రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ కోరారు. తెలంగాణ గిరిజన బాలికల పాఠశాల గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, స్టోర్, వంటగదులను పరిశీలించి తాజా కూరగాయలు, పరిశుభ్ర ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. మూత్రశాలలు మరుగుదొడ్లు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటించే విధంగా ప్రిన్సిపాల్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించబడే పాఠశాలలో విద్యార్థులకు సెలవులు ఇవ్వకూడదని 100 శాతం హాజరు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అభ్యసన సామర్థ్యాలు పెంపొందింప చేయుటకు వార్డెన్లు బాధ్యత వహించాలన్నారు.

### ఎస్ ఎన్ డి పి పనులను అధికారులతో
## కలిసి పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 10 ... మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథుల నగర్ లో నిలిచిపోయిన ఎస్ ఎన్ డి పి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ మంత్రిమహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మునిసిపాలిటీ, తుక్కుగూడ మున్సిపాలిటీల నాలాలకు శాశ్వత పరిష్కారం చెయ్యాలని గత ప్రభుత్వంలో 150 కోట్ల నిధులను మంజూరు చేయించి దాదాపు 80% పనులను పూర్తి చేయించి నాలాల పరిసర ప్రాంత ప్రజలకు వరద ముంపు నుండి విముక్తి కలిగించిన సబితా ఇంద్రారెడ్డి కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ కొలువు తీరిన వెనువెంటనే గత ప్రభుత్వంలో సబితా ఇంద్రారెడ్డి మంజూరు చేయించిన నిధులను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులను రద్దు చెయ్యడంతో నిలిచిపోయిన 20% శాతం పనులు, పనులు నిలిచిపోవడంతో ఇబ్బంది పడుతున్న నాలాల పరిసర ప్రాంత ప్రజలు నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలనంటే రద్దుచేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయ్యాలని, అలాగే రెండో విడత పనులను వెంటనే ప్రాంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముంపు ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# నేడు ఇడి విచారణకు నటుడు రానా

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసులో సోమవారం నటుడు రానా ఇడి విచారణకు హాజరు కానున్నారు. నటులు, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్లు, టీవీ హోస్ట్‌లతో సహా 29 మందిపై అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు ఇడి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు జంగ్లీ రమ్మీ, ఎ23, జీట్‌విన్, పారిమ్యాచ్, టోటస్365 వంటి ప్లాట్ ఫామ్‌లకు చెల్లించిన ప్రమోషన్లపై నమోదైంది. 1867 పబ్లిక్ జూదం చట్టం కింద పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, సూర్యాపేటలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలలో ఐదు వేరువేరు ఎఫ్‌ఐఆర్‌ను నమోయ్యాయి. ఈ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి అధికారులు దృష్టి సారించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (ఇసిఐఆర్) నమోదు చేసింది. ఇందులో బాగంగా కేసులో ఉన్న నిందితులను వరుసగా ఇడి విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండలను విచారించగా, సోమవారం దగ్గుబాటి రానా విచారణకు హాజరుకానున్నారు.

## కోరుట్ల కోట బురుజుల రక్షణకై హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ తో డాక్టర్ పేట భాస్కర్, చెన్న విశ్వనాథం లు మంతనాలు.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 10.చారిత్రక నేపథ్యం వున్న కోరుట్ల కోట బురుజుల రక్షణకై అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ లక్ష్యం నేరవేరడం లేదని ఇక న్యాయ పరమైన ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి చంద్ర కుమార్ తో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, సిపిఐ నేత చెన్న విశ్వనాథం లు మంతనాలు జరిపారు.ఆదివారం కోరుట్ల ఐబి గెస్ట్ హౌస్ లో జస్టీస్ చంద్రకుకమార్ ను కలిసిన కోట బురుజుల పరిరక్షణ సమితి నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనాథంలు బురుజు స్థలాలకు సంబంధించిన పూర్వాపరాలు తెలియజేశారు. మూడు ఎకరాల ఇరవై ఒక గుంటల గురుజు స్థలాల్లో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయాని పురావస్తు శాఖ పరిధిలో దాదాపు రెండు వందల పిట్లు దూరంలో వున్న జివోలను రియల్టర్లు కొందరు స్థానిక రాజకీయ పార్టీల నాయకులను మేనేజ్ చేసుకుని రద్దు చేయించారని ప్రస్తుతం బరుజుల పరిధిని పదిహేను పిట్లకు కుదించి జివో తెచ్చారని వివరించి సంబంధిత పైల్లను అందించారు. ఈసందర్భంగా జస్టీస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ బురుజులకు సంబంధించిన పూర్వాపరాలు అన్ని పరిశీలించినట్లు ఇది న్యాయ బద్ధమైన పోరాటమని ఇక్కడి ప్రజలకు అండగా తాను వుంటానని భవిష్యత్తులో పరిరక్షణ సమితి పక్షాన హైకోర్టు స్థాయి న్యాయ పోరాలకు సహకరిస్తామన్నారు.



## శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన మహోత్సవం మంత్రాలయం

### 43వ ఆరాధన మహోత్సవ వేడుకలు అటహాసంగా ప్రారంభం

### స్వామివారి పూజలో పాల్గొన్న సందపట్ల సాయి గణేష్ సగర - మనిషా సగర దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : బాలానగర్ హనుమాన్ టెంపుల్ హెచ్ ఏ ఎల్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన మహోత్సవం మంత్రాలయం 43వ ఆరాధన మహోత్సవ వేడుకలు హెచ్ ఏ ఎల్ గుడిలో ఆటహాసంగా ప్రారంభం మొదటి రోజు వేడుకలో స్వామి వారి పూజలో పాల్గొన తెలంగాణ సగర యువజన సంఘం కోశాధికారి సం దపట్ల సాయి గణేష్ సగర – మనీషా సగర దంపతలు, ఆర్గనైసింగ్ కమిటీ జగదీశ్వర్ గారి ఆధ్వర్యంలో పూజ వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి, ఇందులో బిక్షపతి కమిటీ మెం బెర్ స్థానిక భక్తులు హాజరు అయ్యారు. జగదీశ్వర్ మాట్లాడుతూ, 3వ రోజు భక్తులకు అన్న దానం మరియు పల్లకి సేవ నిర్వహించడం జరుగుతుంది, ఆరాధన మహోత్సవ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్వామి వారి కృపకు పాత్రులు అవాలని విజ్ఞప్తి చేసారు.



## టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జంగిల్ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

కల్వకుర్తి ఆగస్టు 10 వార్త మిర్రర్ ప్రతినిధి:–వెల్దండ మండలం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జంగిలి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మండల యువ నాయకులు ప్రవీణ్, ఆనంద్, యాదగిరి, ఎంఎస్ గౌడ్, అల్లుడు డాక్టర్ రాజు,సంజీవ, తిరుపతయ్య, శ్రీనివాసు, వెంకట్, రాజు, రవికుమార్, వెంకటేష్, పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

కల్వకుర్తి ఊర్కొండ ఆగస్టు 10 వార్త మిర్రర్ ప్రతినిధి:– స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జడ్చర్ల లో పాలమూరు జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపి డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చింతల రామచందరారెడ్డి, హాజరై స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల నిర్వహించారు. రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఎజెండాగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు.

## వైదేహి నగర్ నార్త్ కాలనీ రోడ్ నెంబర్ 12 లోని డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

### మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చిన జలమండలి అధికారులు

ఎల్బీనగర్, 10 ఆగస్టు :బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల లతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ వైదేహి నగర్ నార్త్ కాలనీ డ్రైనేజీ సమస్యల కోసం వారితో చర్చించారు. అందులో భాగంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఇచ్చిన వినతి పత్రాన్ని ఎండార్స్ చేసి జలమండలి అధికారులకు అందజేసి ఆ కాలనీలో వారిచ్చిన వినతిపత్రంలోని డ్రైనేజ్ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని చెప్పారు. వైదేహి నగర్ నార్త్ కాలనీలో రోడ్ నెంబర్ 12 లో డ్రైనేజీ పనులు నెల క్రితం ప్రారంభిస్తామని చెప్పి డ్రైనేజీ పైపులను వేయడం జరిగిందని, అట్టి పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన జలమండలి అధికారులు కాంట్రాక్టర్ తో మాట్లాడి మూడు రోజులలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైదేహి నగర్ నార్త్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ కాలనీలోని డ్రైనేజ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నియోజకవర్గ శాసనసభ్యులు దేవి



రెడ్డి సుధీర్ రెడ్డి, జలమండలి అధికారులకు, బి.ఎన్.రెడ్డి డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డిలకు అసోసియేషన్ తరపున, కాలనీ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు, కోశాధికారి నాగరాజా పాల్గొన్నారు.

## భువనగిరిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### నియోజకవర్గస్థాయిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన గులాబీ సైన్యం.



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్ని భువనగిరి నియోజకవర్గ స్థాయిలో పట్టణ కేంద్రాల్లో, మండల కేంద్రంలో, గ్రామాల్లో కేకులు కట్ చేసి, తన అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు, ఆలయాలు ప్రత్యేక పూజలు,పలు సేవా



కార్యక్రమాలను నిర్వహించారు,"నాడు అభివృద్ధి చేసింది మనమే.. రేపు అభివృద్ధి చేసేది మనమే" అనే ప్లేట్ కార్డులు ప్రదర్శించారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరిలో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భువనగిరి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, కేశవపట్నం రమేష్, సుబ్బారు బీరు మల్లయ్య, సందెల సుధాకర్, అధికం లక్ష్మీనారాయణ, నీలం ఓం ప్రకాష్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు మధు, బాత్క అశోక్ యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కీ,శే మోహన్ సగర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉప్పరి శేఖర్ సగర

### నాగర్ కర్నూల్ సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ సాగర కు పరామర్శ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల మాజీ సగర సంఘం అధ్యక్షులు వేముల మోహన్ సగర కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి లో శేఖర్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి యెడల ఆంజనేయులు సగర, మల్లబాబు సగర, రాష్ట్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లం రాయుడు సగర, రాష్ట్ర సగర సంఘం నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు



### నాగర్ కర్నూల్ సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ సగరకు పరామర్శ

మోకాలికి ఆపరేషన్ చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నాగర్ కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ సగరను తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ తన నివాసంలో వారిని పరామర్శించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస్ సగర మెడిసిన్ వాడుతూ త్వరగా కోలుకొని సగరులకు సేవ చేయాల్సిన బాధ్యత మీపై ఉందని తెలిపారు, రాష్ట్ర సగర సంఘం నాయకులు, మహిళా సంఘం నాయకులు, నాగర్ కర్నూల్ సగర సంఘం నాయకులు తదితరులు వారిని పరామర్శించారు

## బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండగ

### ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ ఆగస్టు10 వార్త మిర్రర్ ప్రతినిధి:– బంజారాలు సాంప్రదాయంగా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో తీజ్ పండగ ముఖ్యమైనవి. శ్రావణమాసంలో పెళ్లికాని బంజారా అమ్మాయిలు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఆదివారం కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడు తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారసులుగా బంజారాల తమ సంస్కృతి సాంప్రదాయం కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కంకణ బదులు కావాలని వారు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బంజారాలకు లిపి లేకున్నా వారి సంస్కృతి సాంప్రదాయాల్లో, భాషలో ఏ మాత్రం మార్పు లేదని తెలిపారు. కలిసికట్టుగా అందరూ ఒక్కతాటిపైకొచ్చి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ మాజీ



ఉపసర్పంచ్ శ్రీను నాయక్ నాయకులు పాండు నాయక్ శ్రీను నాయక్ శ్రీకాంత్ రాజు కిషన్ దీప్లా నాగ్య రేఖ్య భిక్య బలరాం విగ్నేష్ రమేష్ భీమ శ్రీను రెడ్యా దేవ్ లక్య శివ నాయకులు తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకిసేవ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్ట్ 10 : ఆదివారం (భానువాసరే ) శ్రావణ మాసం, శుక్ల పక్షం, పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు ఉమాపతి, భాశెట్టి హరీష్, నూనె చక్రపాని, సత్యనారాయణ, రాజు, సాయి కృష్ణ, భాగ్య లక్ష్మి, సతీష్, సునీత, జనార్దన్ అర్చకులు విష్ణ తదితరులు పాల్గొన్నారు.





## దుబాయ్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 10 దుబాయ్ లో ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం కోసం వెళ్లిన తెలుగువారు తమ సంప్రదాయాలను మరవటం లేదు. ఏదేశ మేగినా ఎందుకాలిడినా మాతృదేశ విశ్వాసాలను పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాలకు వేదికైన రక్షాబంధన్ వేడుకలను దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున బార్ దుబాయ్ లోని ఒక హోటల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులు పాల్గొని ఒకరికొకరు రాఖీలుకట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.



## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 10 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో రేణుక గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం రోజున జరిగింది. అధ్యక్షులుగా గంగదరి అంజన్నగౌడ్, ఉపాధ్యక్షులు గా బర్ల నరేష్, కోశాధికారి గా శ్రీనివాస్ జి, ప్రధాన కార్యదర్శిగా బట్టు సాగర్ గౌడ్, సలహాదారులుగా దోసారపు జనార్ధన్, భర్ల లవన్, తిరుమల భూమయ్య, గొడ్డండ్ల రాజగోపాల్, తిరుమల మనోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన కార్యవర్గన్ని గౌడ కుల సభ్యులు, స్థానిక నాయకులు అభినందించారు.




## బట్టర్ పై విద్యుత్ స్థంబాల లైట్లు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ రంగు

మిర్యాలగూడ ఆగస్టు 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రంగు మారుతుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే గా బిఆర్ఎస్ కు చెందిన నల్లమోతు భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ గా తిరునగరు భార్గవ్ ఉన్నపుడు పట్టణంలో ప్రధాన సాగర్ రోడ్డు డివైడర్ మధ్య ఉన్న బట్టర్ పై విద్యుత్ స్థంబాలకు గులాబీ రంగు స్పైరల్ విద్యుత్ లైట్లు అలంకరించారు. ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నేత బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎన్నిక అయ్యారు. బిఆర్ఎస్ కు చెందిన అప్పటి మునిసిపల్ చైర్మన్ భార్గవ్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయన కాంగ్రెస్ లో చేరే వరకు గులాబీ స్పైరల్ లైట్లు వెలిగాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండటం వల్ల ఆయనను మంచి చేసుకునే యత్నంలో మూడు రంగుల స్పైరల్ లైట్లు ఏర్పాటు చేశారు. మొత్తం అధికారం మారడంతో లైట్ల రంగులు కూడ మారాయి.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాలు

మిర్యాలగూడ , ఆగస్టు 10:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం లోని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రావణమాస బోనాలు సమర్పించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ నుంచి బంగారు గడ్డ బీరప్ప దేవాలయం వరకు కురుమ మహిళలు నెత్తిన బోనం ఎత్తగా సంప్రదాయ బేరి డప్పు చప్పుళ్ల మధ్య పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ ఏటా శ్రావణ మాసంలో సామూహిక వనభోజనాలు నిర్వహిస్తూ ఐక్యత చాటుతున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.



## అవంతిపురంలో ముత్యాలమ్మకు బోనాలు

మిర్యాలగూడ , ఆగస్టు 10:- ( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఆడపడుచులంతా నెత్తిపై బోనమెత్తగా సామూహిక వన భోజనాలు చేశారు. పవిత్ర శ్రావణ ఆదివారం పురస్కరించుకొని అమ్మవారికి చీరలు గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 10 ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులు ఇచ్చామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారుఅనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమీర్పేట గ్రామానికి చెందిన డప్పు భాగ్యమ్మ, ఎర్ర తొంట హరికృష్ణ (మున్నా) కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కేఎల్ఆర్ అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ లేనివారికి చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా కొంత ఆర్థిక ఉపశమనం కల్పిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీలకు అతీతంగా మానవతాధృక్పథంతో అందరికీ అందేలా చేస్తున్నామని కిచ్చెన్న లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప పెద్ద కురుమ పెద్దలు కడల సామయ్య ఇమ్మడి పాండయ్య మాజీవాడు సభ్యులు సాంబ మల్లేష గ్రామ ఇంద్రమ్మ కమిటీ మెంబర్లు కడల భాస్కరు మహేశ్వరం



నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్ మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ సిహెచ్ బాలు, డప్పు రాజు పాల్గొన్నారు

# వ్యవసాయ బోర్లు బావుల కాడ, మోటర్లు విద్యుత్తు పరికరాల చోరీని నిలవరించి రైతన్నని ఆదుకోవాలి

### మట్టి మనిషి వీరేపల్లి



మిర్యాలగూడ ఆగస్టు 10:-( వార్త మిర్రర్) విద్యుత్ తీగలు పరికరాలు దొంగతనం రైతుల కష్టాలను యుద్ధ ప్రాతిపధికన విద్యుత్, వ్యవసాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేసి దొగతనాల నివారణ చేపట్టాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. వ్యవసాయం మొదలుపెట్టినప్పటి నుండి రైతుకు పుట్టెడు కష్టాలున్నాయన్నారు. ఇవి ఇవాళ్టి వి కావు. భూమి మీద మనిషి వ్యవసాయం పేరుతో రైతు అవతారం ఎత్తి నప్పటినుండి వున్నవే అన్నారు. ఈ ఆధునిక కాలంలో పాతవాటి తో పాటు కొత్తవి చేరినవన్నారు. కష్టనష్టాలు మాత్రం తప్పలేదు. అందులో విద్యుత్ తీగలు పరికరాలు యంత్రాలు దొంగతనం చేయడం. ఈ సారి వర్షాలు ఆలస్యంగా పడటంతో రైతులు అనేక కష్ట నష్టాలు ఎదురుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే వర్షాలు పడు తుంటే రైతులు విత్తనాలు విత్తడం, నార్లుపోయడం నాట్ల పనులు చేస్తున్నారు. గత రెండు దశబ్దాలు గా రైతులు విద్యుత్ వాడకం బాగా పెరిగిందన్నారు. దీనికోసం అనేక పోరాటాలు ఉద్యమాలు జరగడం ముదిగొండ, కాల్ దారి, భషీర్ బాగ్ ల్లో పోలీస్ కాల్పుల్లో రైతులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. గత దశాబ్దంగా విధ్యుత్ కోత లేకపోవడంతో మరింత వాడకం పెరిగిందన్నారు. దీనిని అవకాశంగా తీసుకుని కొందరు వ్యసన పరులుసోమరిపోతులు వ్యవసాయ బోర్ల కాడ, బావుల కాడ, యంత్రాలు, పరికరాలు తీగలు ఎత్తుకుపోతున్నారు. దీనివల్ల రైతుకు చాలా నష్టం జరుగుతుందన్నారు. ఈ కాలంలో రైతులదగ్గర డబ్బులు వుండవు, వున్నా అవి కొనుకోచ్చి మళ్ళీ ఏర్పాటు చేసుకోవాలంటే, పనివాళ్ళు దొరకరు, విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాట్లో వుండరు, కాలం నెత్తిమీదకు వస్తది. రైతుకు దుఃఖం మిగులుతదన్నారు. ఒక్కోసారి రైతు ల ప్రాణాలు పోవడం కూడా జరుగుతుంది, రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భం కూడా వుందన్నారు. ఇది ఒక ఊరి, మండల, జిల్లా సమస్య కాదు రాష్ట్ర సమస్య. ఇది అన్ని రాష్ట్రాల్లలోనూ వుందన్నారు. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయం, విద్యుత్, పోలీస్ శాఖ వాళ్ళు ఈ దొంగతనాలా వలన జరిగే కష్టనస్టాల గురించి విసృతంగా ప్రచారం చేయాలన్నారు. దొంగతనాలు చేయకుండా చూడాలి, దొంగతనం జరిగిన వెంటనే మూడు శాఖలు స్పందించి ఆ రైతుకు నష్టం జరగకుండా ఆ పనిముట్లు తాత్కాలిక ఏర్పాటు చేయాలన్నారు. పోలీసులు దొంగలను పట్టుకుని వాటిని తిరిగి స్వాదీన పర్చుకుని వెంటనే రైతులకు అందించాలన్నారు. దొంగలు మళ్ళీ దొంగతనం చేయకుండా అతని స్థితి గతులు పరిశీలించి దొంగతనానికి గల కారణాలు తెలుసుకుని వాటిని నివారించాలన్నారు. దొంగలు వాటిని అమ్మకుండా పాత సామాన్లు కొనేవాళ్ళకు కొన్ని సూచనలు చేయాలన్నారు. వాటిని అమ్మే వ్యక్తి వాటిని పగల కొట్టకుండా, ముద్దగా చేయకుండా ఉంటేనే తీసుకోవాలన్నారు. అమ్మే అతనికి ఆధార్ కార్డు ఉండాలి, సీసీ కెమెరాలు ఉండాల న్నారు. విద్యుత్ శాఖ లైన్ మెన్ అనుమతి పత్రం ఉ డాలన్నారు. వీటిని పాటించని వారిని రైతుల విద్యుత్ సామాగ్రి దొంగ ల నుంచి కొన్నవాళ్ళను కూడ శిక్షించి వాళ్లకు జరి మాన విధించాలి, వారి లైసెన్స్ రద్దు చేయాలన్నారు. దొంగలు, తెచ్చిన వాహనాన్ని వెంటనే అమ్మివేసి ఆ డబ్బును విద్యుత్ శాఖకు ఇచ్చి వాటిని రైతుల అవసరాలకు ఖర్చు పెట్టాలన్నారు. దొంగలు రైతులు అయితే రైతుబందు బందు చేయాలి రుణమాఫీ రద్దు చేయాలి దొంగలను చేరసాలలో పెట్టకుండా ఆ రైతుల పొలం లో పనిచేయించాలన్నారు. దొంగల మానసిక ఆర్థిక సామాజిక స్థితిగతులను పరిశీలించి చేయాలన్నారు. మళ్ళీ ఆ వ్యక్తులు ఇంకోసారి దొంగలుగా మారకుండా చూడాలన్నారు. పోలీసులు దీన్ని చిన్న విషయంగా తీసుకోవద్దన్నారు. పట్టిచ్చిన వారికి పోలీసులు బహుమతులు ఇవ్వాలన్నారు. వాళ్ళకు ఏ ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. వాళ్ళు కోరితే వాళ్ళ పేర్లు రహస్యంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించివ్యవసాయ, విద్యుత్, పోలీస్, న్యాయ శాఖలతో చర్చించి దీనికోసం కొత్త చట్టం తేవాలన్నారు. రైతులు వాడే వస్తువులు తయారు చేసే కంపెనీలకు చెప్పి అవి రైతులవి అని గుర్తుపట్టేలా సాంకేతిక విధా నాలు ఉండాలన్నారు. రైతులు అప్రమత్తంగా ఉడాలి, ఆధునిక జిపిఎస్, సీసీ కెమెరాలు వాడాలన్నారు. దొంగతనం జరిగి నప్పుడు రైతులు కలిసి కట్టుగా ఉ%శీ%డాలి దొంగలను పట్టుకోవాలన్నారు. రైతుకు అండగా ఉండాలి కావాల్సినవి తాత్కాలికంగా అందించాల న్నారు. దొంగతనం జరిగినప్పుడు కుటుంబసభ్యులు ఇరుగు పొరుగు-బంధువులు స్నేహితులు ఎవరన్నా చేసి వుండే అవకాశం ఉందా అని ప్రజలు ఆరా తీయండి, ఉంటే వాళ్ళను మార్చండి లేదా పట్టివ్వండన్నారు. పాత సామాన్లు కొనేవాళ్లకు అనుభవంతో అమ్మేవాళ్ళు ఎవరో పసిగట్టవచ్చన్నారు. రైతుల వస్తువు లు తెచ్చినప్పుడు పైన చెప్పిన జాగ్రత్తలు తీసుకోండిరైతుల విద్యుత్ పనిముట్లు పరికరాలు తీగలు దొంగ తనం చెయ్యడం మామూలు విషయం కాదు. అది రైతుకు జీవన్మరణ సమస్యన్నారు. దొంగతన%శీ% చేయడం కూడా బాగా శ్రమతో కూడిన పని అందులోను కష్టాలు వుంటాయన్నారు. దొరికితే సామాజిక అవమానాలు ఉంటాయి దెబ్బలు తింటారన్నారు. ఇంత చేసి రైతుకు వందరూపాయలు నష్టం కలిగిస్తే దక్కేది పది రూపాయలు, బాగుపడేది లాభ పడేది దళారి వ్యాపారి, దొంగ మీరవుతారన్నారని చోరికి పాల్పడుతున్న వారిని కోరారు.

# బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి: సిపిఎం

మిర్యాలగూడ , ఆగస్టు 10:- (వార్త మిర్రర్) బీసీ బిల్లును వెంటనే అమలుకై కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బిల్లును అసెంబ్లీ లో ఆమోదించి కేంద్రానికి పంపారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలలో వెనుకబడి ఉన్న వారికే రిజర్వేషన్ అని ముస్లిం లకు కాదన్నారు. ముస్లిం సాకు చూపి బిల్లును వ్యతిరేకించడం సరైందికాదన్నారు. ముస్లిమ్ మైనారిటీలు కూడా చాలా వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు. ప్రభుత్వాలు ద్వంద వైఖరి వీడి బిల్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, అయూబ్, నాయకులు గాదె పద్మ, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, పిల్లుట్ల




సైదులు, ఊర్మిళ, కరిమున్నిసా, పాపిరెడ్డి, కరీం, నాగుల్ హుస్సేన్, వదూద్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, ఉన్నాం వెంకటేశ్వర్లు, రామారావు, వజీర్ పాల్గొన్నారు.



## ఉస్మానియా యూనివర్సిటీలో బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 10... తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలు బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ కొల్లాపూర్ అభివృద్ధి ప్రదాత అదేవిధంగా ఎంతో నిబద్ధతతో ఎక్సైజ్, టూరిజం కల్చరల్ శాఖలను అభివృద్ధి బాటలో నడిపించిన గొప్ప దాసునికులు జూపల్లి కృష్ణారావు అన్నారు. జూపల్లి కృష్ణారావు దళిత బహుజనుల ఆశాజ్యోతి నిరంతరం పనిచేసే గొప్ప నాయకులు జూపల్లి కృష్ణారావు అన్నారు. అలాంటి మంత్రివర్యులు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ఉండడం రాష్ట్రానికి చాలా సుభిక్షమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు తమ వంతుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జూపల్లి కృష్ణారావు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మునుముందు ఇంకెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఆరె కంటి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు సందీప్, నాగరాజు, వెంకట్, అదేవిధంగా దేవరపోగా గంగరాజు, కే సురేష్, దేవరపోగా నాగరాజు, జి రాజు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుమారుని వివాహానికి హాజరైన డిప్యూటీ సిఎం, మంత్రులు హాజరు

మిర్యాలగూడ, ఆగస్టు 10:- (వార్త మిర్రర్) గుంటూరు జిల్లా మంగళగిరి సికె ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుమారుడు ప్రసన్న కుమార్ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే ఎం.శామ్యూల్, మిర్యాలగూడ జర్నలిస్టులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశం సనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

## మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఏ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు- అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

## మేమంతా ఆమె వెంటే.. వేలకోట్ల ఆఫర్ వదులుకున్న ఉద్యోగులు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతోంది. ఈ రంగంలో ప్రతిభ ఉన్నవారిని అవకాశాలు తప్పకుండా వెతుక్కుంటూ వస్తాయని ఎంతోమంది నిపుణులు చెబుతూనే ఉన్నారు. ఆ మాటలే ఇప్పుడు నిజమయ్యాయి. కృత్రిమ మేధలో ట్యాలెంట్ ఉన్న ఓ కంపెనీ ఉద్యోగులకు.. దిగ్గజ సంస్థలు వేలకోట్ల రూపాయలు ఆఫర్ ఇచ్చాయి. కానీ వారు మాత్రం తమ బాస్‌ను వదిలిపెట్టకుండా.. ఆఫర్లను తృణప్రాయంగా భావించారు.మీరా మురాటీ 2025 ఫిబ్రవరిలో ఏఐ స్టార్టప్ 'థింకింగ్ మెషీన్స్ ల్యాబ్' ప్రారంభించారు. ఇందులో పనిచేస్తున్నవారందరూ కూడా గతంలో పెద్ద కంపెనీలలో పనిచేసి వచ్చినవారే. అయితే వీరిలో కొందరికి.. 'మార్క్ జుకర్‌బర్గ్'కు చెందిన మెటా.. దాని %రూ×% సూపర్ ఇంటెలిజెన్స్ బృందంలో చేరడానికి ఒక బిలియన్ డాలర్లను (రూ.8,755 కోట్లు) ఆఫర్ చేసినట్లు ఓ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.నిజానికి మీరా మురాటీ తన థింకింగ్ మెషీన్స్ ల్యాబ్ ప్రారంభించి.. ఏడాది కూడా పూర్తి కాలేదు. అంతే కాకుండా ఈ కంపెనీ ఒక్క ఉత్పత్తిని కూడా మార్కెట్లోకి విడుదల చేయలేదు. కానీ అప్పుడే ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు భారీ ఆఫర్స్ వచ్చాయి. దీన్ని బట్టి చూస్తే ఏఐలో నైపుణ్యం ఉన్నవారికి మార్కెట్లో ఎంత డిమాండ్ ఉందో స్పష్టమవుతోంది.థింకింగ్ మెషీన్స్ ల్యాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రం.. వారికి వచ్చిన ఆఫర్స్ వద్దనుకుని మీరా మురాటితో పాటు ఉండటానికే ఆసక్తి చూపించినట్లు సమాచారం. దీనికి కారణం మురాటీ నాయకత్వం.. భవిష్యత్ అంచనాలు కారణమై ఉంటాయని పలువురు భావిస్తున్నారు. కాగా ఈ కంపెనీ మార్కెట్ విలువ 12 బిలియన్ డాలర్లు.

**ఎవరీ మీరా మురాటీ?**

ఇంజినీరింగ్ చేసిన మీరా మురాటీ ఎలక్ట్రిక్ కార్ కంపెనీ 'టెస్లా'లో ప్రొడక్ట్ మేనేజర్‌గా పనిచేశారు. ఆ తరువాత వర్చువల్ రియాలిటీ స్టార్టప్ 'లిప్ మోషన్'లో పనిచేసి.. 2016లో 'ఓపెన్ ఏఐ'లో చేరి అడ్వాన్స్‌డ్ ఏఐ మోడల్స్, టూల్స్ డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తూ.. చీఫ్ టెక్నికల్ ఆఫీసర్(సీటీవో) స్థాయికి ఎదిగారు. సొంతంగా కంపెనీ స్థాపించాలనే తపనతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ 'ఓపెన్‌ఏఐ'కి గుడ్‌బై చెప్పి.. థింకింగ్ మెషీన్స్ ల్యాబ్ స్థాపించారు.అల్బేనియాలో పుట్టిన మీరా మురాటీకి చిన్నప్పటి నుంచి సాంకేతిక విషయాలపై అమితమైన ఆసక్తి. జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలకు సాంకేతిక జ్ఞానం పరిష్కారం చూపుతుందనేది ఆమె నమ్మకం.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

### వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి

### సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన



**న్యూఢిల్లీ:** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశ పూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల



### 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ

### నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ

### సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ:** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## ఇంటికొచ్చి వంట చేస్తాడు.. రూ.లక్షల్లో సంపాదిస్తున్నాడు

ఈరోజుల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవారి కన్నా చిరు వృత్తులు చేసేవారే అధికంగా సంపాదిస్తున్నారు. తాజాగా ఇదే విషయమై ముంబైకి చెందిన ఆయుషి దోషి అనే న్యాయవాది సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఆదాయ అసమానతలు , నైపుణ్యం కలిగిన కార్మికుల నిర్వచనం గురించి విస్తృతమైన చర్చకు దారితీసింది.స్థానికంగా 'మహారాజ్' అని పిలిచే ఆమె ఇంట్లో పనిచేసే వంటమనిషి కార్పొరేట్ ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నాడు. ఒక్కో ఇంట్లో ఆయన కేవలం 30 నిమిషాల్లో వంట పూర్తి చేస్తాడు. ఇందుకు ఒక్కో ఇంటికి రూ.18,000 సంపాదిస్తున్నారు. ఆయన ఒకే అపార్ట్మెంట్ కాంప్లెక్స్‌లోని 10-12 ఇళ్లలో పనిచేస్తున్నాడు. అంటే అతని నెలవారీ సంపాదన రూ .1.8 లక్షల నుంచి రూ.2.16 లక్షల మధ్య ఉంటుంది. ఇది చాలా మంది వైట్-కాలర్ నిపుణుల జీతాల కంటే ఎక్కువ.

**విజయానికి ఒక రెసిపీ!**

దోషి తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) పోస్ట్‌లో వంటమనిషి సమర్థవంతమైన పని నమూనాను హైలైట్ చేశారు. 'ఒక్కో ఇంటికి రూ.18,000 తీసుకుంటాడు. రోజూ 10-12 ఫ్లాట్లలో పనిచేస్తాడు. ఒక్కో ఇంటికీ 30 నిమిషాలే కేటాయిస్తాడు. భోజనం, టీలు ఉచితం. సమయానికి పేమెంట్' అంటూ ఆమె పోస్ట్‌లో రాసుకొచ్చారు.అయితే అందరు వంటవాళ్లూ ఇలాగే సంపాదిస్తున్నారని కాదు.. అద్భుతమైన నైపుణ్యం, దశాబ్దానికి పైగా నిర్మించుకున్న పేరు ఆయనకు ఎక్కువ సంపాదనను తెచ్చిపెడుతోంది. మరోవైపు చాలా మంది వంటవాళ్ల సంపాదన రూ.10,000 నుంచి రూ.12,000 మించడం లేదని, వేగం, పరిశుభ్రత, స్థిరత్వానికి పేరుగాంచిన వారు గణనీయంగా ఎక్కువ సంపాదించవచ్చని దోషి చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో ఈ పోస్టుపై మిశ్రమ స్పందనలు వెల్లువెత్తాయి.

## సరికొత్త బీఎస్ఏ బైకులు ఇవే - వివరాలు

బ్రిటిష్ బ్రాండ్ 'బీఎస్ఏ మోటార్‌సైకిల్స్' తన సరికొత్త బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650, బీఎస్ఏ బాంటమ్ 350 లను ఆవిష్కరించింది. 1861 నాటి వారసత్వం కనిపించేలా వీటిని డిజైన్ చేయడం జరిగింది.

**బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650**

కొత్త బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650 క్లాసిక్ 652సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ %ఞూఎజ% ఇంజిన్ ద్వారా 45 పీఎస్ పవర్, 55 ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5 స్పీడ్ ట్రాన్స్‌మిషన్ పొందుతుంది. స్లిప్ అండ్ అసిస్ట్ క్లచ్, 41%ఎఎ% టెలిస్కోపిక్ ఫోర్కులు, 5-స్టెప్ అడ్జస్టబుల్ ప్రీ లోడ్‌తో కూడిన ట్విన్ షాక్ అబ్జార్బర్‌లు ఇందులో ఉన్నాయి.థండర్ గ్రే, రావెన్ బ్లాక్, విక్టర్ యెల్లో అనే మూడు రంగులలో లభించే ఈ బైక్.. డ్యూయల్ ఛానల్ %రూదీూ%తో బ్రెంబో బ్రేక్‌లు, గ్రిప్పీ పిరెల్లి స్కార్పియన్ ర్యాలీ ఎస్టీఆర్ టైర్లు, వైర్ స్పోక్ అల్లాయ్ రిమ్ వంటివి పొందుతుంది. 12 లీటర్ ఇంధన ట్యాంక్ కలిగిన ఈ బైక్ బరువు 218 కేజీలు.

**బీఎస్ఏ బాంటమ్ 350**

బీఎస్ఏ బాంటమ్ 350 నిజమైన క్లాసిక్‌కు నిదర్శనం.ఇది 334 సీసీ లిక్విడ్-కూల్డ్ %ఞూఎజ% ఇంజిన్ కలిగి 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో 7750 %తీజూఎ% వద్ద 29%భూ% పవర్ 6000%తీజూఎ% వద్ద 29.62%చీఎ% టార్క్ అందిస్తుంది. డ్యూయల్-ఛానల్ ఏబీఎస్, టెలిస్కోపిక్ హైడ్రాలిక్ ఫోర్కులు, ట్విన్ షాక్ అబ్జార్బర్‌లు మొదలైనవి ఇందులో ఉన్నాయి.రౌండ్ హెడ్‌లైట్, టియర్‌డ్రాప్ ఫ్యూయల్ ట్యాంక్, వంపుతిరిగిన రియర్ ఫెండర్ కలిగిన ఈ బైక్ అవలోన్ గ్రే, ఆక్స్‌ఫర్డ్ బ్లూ, ఫైర్‌క్రాకర్ రెడ్, బారెల్ బ్లాక్, విక్టర్ యెల్లో వంటి రంగులలో లభిస్తుంది.

## జులైలో జీఎస్టీ వసూళ్లు ఎంతంటే?

ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం జీఎస్టీ వసూళ్లు జూలై 2025లో రూ. 1,95,735 కోట్లు. ఇది జూలై 2024తో (రూ.1,82,075 కోట్లు) పోలిస్తే 7.5% పెరుగుదలను సూచిస్తుంది. వరుసగా ఏడవ నెల రూ.1.8 లక్షల కోట్లకు పైన జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి.ఏప్రిల్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి రూ.2.37 లక్షల కోట్లకు చేరుకున్నాయి, కానీ మే నెలలో రూ.2.01 లక్షల కోట్లకు తగ్గాయి. జూలైలో నికర దేశీయ ఆదాయం 0.2 శాతం తగ్గింది, నికర మొత్తం వసూళ్లు కేవలం 1.7 శాతం పెరిగి రూ.1.69 లక్షల కోట్లకు చేరుకున్నాయి.ట్రంప్ భారతదేశంపై విధించిన అధిక సుంకాలు.. వృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ట్రంప్ సుంకాల కారణంగా వృద్ధి 0.3 శాతం పాయింట్ల తగ్గుదలను కలిగి ఉంటుందని ఆగస్టు 1న ఆర్థికవేత్తలు గుర్తించారు. భారతదేశానికి కేటాయించిన 25 శాతం సుంకాలు చాలా ఆసియా ఆర్థిక వ్యవస్థల కంటే ఎక్కువగా ఉన్నాయి.

## 'దేశం నుంచి పారిపోకుండా'.. అనిల్ అంబానీపై లుకౌట్ నోటీసులు

బ్యాంకుల రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లుకౌట్ నోటీసులు జారీ చేసింది. రూ.3,000 కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి ఈడీ శుక్రవారం (ఆగస్ట్1న) సర్క్యులర్ జారీ చేసింది.లుకౌట్ నోటీసులు కంటే ముందు బ్యాంకు రుణాల ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఈడీ సమన్లు పంపింది. ఆగస్టు 5న ఈడీ ముందుకు హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటికే అనిల్ అంబానీకి సంబంధించిన కంపెనీల్లో సోదాలు నిర్వహించి పలుచోట్ల కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించిన ఈడీ అనిల్‌ను ప్రశ్నించేందుకు తాజాగా సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసింది. విమానాశ్రయాలు, ఓడరేవులు సహా అన్ని ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్లకు దీనిని పంపిస్తుంది. దేశం విడిచి వెళ్ళడానికి ప్రయత్నిస్తే అలాంటి నోటీసులు జారీ చేయబడిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఈడీ అధికారులు అప్రమత్తం చేస్తారు.

**రూ.3,000 కోట్ల రుణాలను**

2017 నుంచి 2019 వరకు ఎస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3,000 కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టింది. గ్రూప్ కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంకు ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు తెలిపారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్)కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017%-%18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ 2018%-%19 ఆర్థిక సంవత్సరంలో రూ.8,670.80 కోట్లకు పెరిగింది. ఎస్ బ్యాంక్ మాజీ ప్రమోటర్లకు సంబంధించిన లంచం కోణంలో కూడా విచారణ జరిపినట్లు ఈడీ తెలిపింది.రక్షాబంధన్‌కు ముందు ఎల్‌పీజీ గ్యాస్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు ఊరట కలిగించాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను దేశవ్యాప్తంగా రూ .33.50 తగ్గించాయి. కొత్త రేట్లు ఆగస్టు 1 నుండి అమలులోకి వచ్చాయి.